క్లుప్తంగా

బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణకు రక్ష



మాట్లాడుతున్న జగదీష్ రెడ్డి

నాగారం : మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణకు శ్రీరామ రక్ష అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తన నివాసం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌యాదవ్‌ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, చిప్పపల్లి సోమయ్య, అనంతుల మల్లయ్య, కన్నెబోయిన భద్రయ్య, దేవరకొండ మురళీ, చిప్పపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

రూ.9 వేల కోట్ల నిధులు తీసుకొచ్చా



మాట్లాడుతున్న బూర నర్సయ్య గౌడ్

తిరుమలగిరి : 2014 ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిగా ఈ ప్రాంత ప్రజలు గెలిపిస్తే రూ.9 వేల కోట్ల నిధులు తీసుకొచ్చి భువనగిరిని అభివృద్ధి చేశానని భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరిలో నిర్వహించిన సామాజిక, బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీకాంత్ గౌడ్, వై.ధీన్‌దయాళ్, కృష్ణమూర్తి, లింగమూర్తి, సునీల్‌కుమార్, చారి, మల్లయ్య, హన్మంతు యాదవ్ పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



మొక్కలకు నీరుపోస్తున్న కలెక్టర్ వెంకటరావు, అదనపు కలెక్టర్ ప్రియాంక

భానుపురి : మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత అని కలెక్టర్ ఎస్.వెంకటరావు అన్నారు. శుక్రవారం సూర్యాపేటలోని కలెక్టరేట్ ఆవరణలో డ్రై డే నిర్వహణలో భాగంగా అదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంకతో కలిసి మొక్కలకు నీరు పోశారు. కార్యక్రమంలో ఏఓ సుదర్శన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రఘువీర్ రెడ్డిని గెలిపించాలి

పెన్‌పహాడ్ : సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి రఘువీరారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు

బసవేశ్వర జయంతి

తిరుమలగిరి : శ్రీ మహాత్మా బసవేశ్వర 891వ జయంతిని బలిజ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. బసవేశ్వరుడి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సోమరాజు, ఎస్.ప్రతాప్, మండల శాఖ అధ్యక్షులు స్వాతి సోమేశ్వర్ పాల్గొన్నారు.

చోరీ కేసులో జైలు శిక్ష

నూతనకల్ : దొంగతనం కేసులో నిందితుడికి తుంగతుర్తి సబ్ జూనియర్ కోర్టు జడ్జి ఫర్‌హీన్ కౌసిర్ శిక్ష విధించినట్లు ఎస్ఐ జె.సైదులు తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. మండల కేంద్రంలోని శంభులింగేశ్వర స్వామి ఆలయంలో 2023లో జరిగిన దొంగతనం కేసులో మండల కేంద్రానికి చెందిన మొగుళ్ల వెంకన్నను నిందితుడిగా చేర్చి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కేసును విచారించిన జడ్జి నిందితుడికి నాలుగు నెలల జైలుతో పాటు రూ.200లు జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

భార్యపై భర్త హత్యాయత్నం

నాగారం : భార్యపై భర్త హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాలిపురం గ్రామానికి చెందిన పోతరాజు సుధాకర్ తన భార్య మంగమ్మ గ్రామంలోని ఓ వ్యక్తితో అక్రమ సంబంధం కొనసాగిస్తుందనే అనుమానంతో ఇటీవల ఆమెతో ఘర్షణ పడి పుట్టింటికి పంపించాడు. ఈ క్రమంలో సుధాకర్ గ్రామంలో అనుమానం ఉన్న వ్యక్తి ఎక్కడికి వెళ్తున్నాడో గమనించి శుక్రవారం మాలిపురం నుంచి వెంబడించాడు. నాగారం వద్ద తన భార్యతో పాటు అనుమానం వ్యక్తిని పట్టుకొని తనతో తెచ్చుకున్న కత్రతో భార్య మంగమ్మ తలపై బలంగా కొట్టడంతో ఆమెకు తీవ్రగాయమైంది. ఆమెను చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆస్పత్రికి తరలించి సుధాకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు.

తిమ్మాపురం రోడ్డుకు నిధులు

- విస్తరణ పనులకు రూ.32కోట్లు మంజూరు
- ఎన్నికలు ముగిశాక టెండర్ ప్రక్రియ
- తీరనున్న ప్రజల ఇబ్బందులు

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలంలోని జాజిరెడ్డిగూడెం–తుంగతుర్తి–నూతనకల్ మూడు మండలాలను కలుపుతూ ఉన్న తిమ్మాపురం–సంగెం రహదారికి మహర్దశ పట్టనుంది. పూర్తిగా దెబ్బతిన్న సింగిల్ రోడ్డును కొంత వరకు విస్తరించి అభివృద్ధి చేయనున్నారు. అయితే ఈ రోడ్డు అభివృద్ధి, విస్తరణకు నిధులు మంజూరు కాగా టెండర్ ప్రక్రియను ప్రారంభించారు. అయితే లోక్‌సభ ఎన్నికల కోడ్ రావడంతో పంచాయతీ రాజ్ అధికారులు టెండర్ నిర్వహణ ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేశారు. ఎన్నికల కోడ్ ముగిశాక టెండర్ నిర్వహించి రోడ్డు పనులు ప్రారంభించనున్నారు.



అధ్వానంగా ఉన్న తిమ్మాపురం రోడ్డు



కోమటిపల్లి వద్ద దెబ్బతిన్న రోడ్డు

జీఆర్సీ ద్వారా నిధులు మంజూరు

తిమ్మాపురం–సంగెం రోడ్డు విస్తరణ, అభివృద్ధికి గ్రామీణ రోడ్ల నిర్మాణ విభాగం నుంచి (జీఆర్సీ) ద్వారా రూ.32 కోట్లు మంజూరయ్యాయి. అయితే తిమ్మాపురం నుంచి సంగెం, సంగెం నుంచి నూతనకల్ వరకు 22 కిలోమీటర్ల రోడ్డు విస్తరించి అభివృద్ధి చేయనున్నారు. ఇదే రహదారిపై మూడు బ్రిడ్జీలు, ఒక రోడ్డు డ్యామ్ నిర్మించనున్నారు. ఈ రోడ్డు 24 ఫీట్ల వెడల్పు ఉండగా 30 ఫీట్లకు పెంచనున్నారు. ప్రస్తుతం ఈ రోడ్డుపై బ్రిడ్జీలు లేక వర్షాలు పడితే వాగులు పొంగి రోడ్లపై వరద పారుతూ వాహనాల రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో కోడూరు, సంగెం గ్రామాల ప్రజలతోపాటు ఇదే రహదారిపై రాకపోకలు సాగించే జాజిరెడ్డిగూడెం, తుంగతుర్తి, నూతనకల్ మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు విస్తరణ, బ్రిడ్జీల నిర్మాణం జరిగితే మూడు మండలాలకు చెందిన వాహనదారులు, ప్రజల కష్టాలు శాశ్వతంగా తీరనున్నాయి.

బ్రిడ్జీలు నిర్మిస్తే కష్టాలు తీరుతాయి



తిమ్మాపురం–సంగెం రోడ్డు మరమ్మతు, బ్రిడ్జీల నిర్మాణం కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నాం. వర్షాలు పడి వాగులు పొంగితే మా గ్రామానికి పూర్తిగా రాకపోకలే నిలిచిపోతాయి. ఈ రోడ్డు విస్తరణలో భాగంగా బ్రిడ్జీలు నిర్మిస్తే మా కష్టాలు తీరతాయి.

– గుయ్యని బాబు, కోడూరు మాజీ సర్పంచ్

ఎన్నికల కోడ్ ముగియగానే..



లోక్‌సభ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ పూర్తి కాగానే తిమ్మాపురం–సంగెం రోడ్డు అభివృద్ధి పనులు చేపడుతాం. రోడ్డు ఎస్టిమేషన్ అప్రూవల్ అయింది. ఈ రోడ్డు అభివృద్ధికి గ్రామీణ రోడ్ల నిర్మాణం ద్వారా మంజూరైన రూ.32 కోట్లతో పనులు చేయనున్నాం.

– గుర్రం కొండయ్య, పీఆర్ డీఈఈ

అన్నమలై రోడ్‌షోను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న సంకినేని, శానంపూడి



పెన్‌పహాడ్ : లింగాలలో మాట్లాడుతున్న సంకినేని

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని

సూర్యాపేట : జిల్లాకేంద్రంలో శనివారం నిర్వహించే తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నమలై రోడ్ షోను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ పార్క్ నుంచి మొదలుకొని పోస్టాఫీస్ వరకు రోడ్‌షో అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు. సోషల్ మీడియాలో కొంతమంది బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని అన్నారు. యువత దేశ భవిష్యత్తు కోసం బీజేపీ వైపు చూస్తున్నారని, దేశంలో నరేంద్ర మోదీ నాయకత్వం 400 ఎంపీ సీట్లు సాధిస్తుందని తెలిపారు. అనంతరం నల్లగొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మాట్లాడారు. ప్రపంచ దేశాలు పెట్టుబడుల కోసం భారతదేశం వైపు చూస్తున్నాయని అన్నారు. దేశంలో నరేంద్ర మోదీ నాయకత్వం సుస్థిరపాలనతో శాంతికి నిలయంగా పేరుగాంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, కర్నాటి కిషన్, పల్స మల్సూర్, కొప్పుల క్రాంతి, వెన్న శశిధర్ రెడ్డి, పాలగాని ధనుంజయ్ గౌడ్, గోగుల రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి అసత్య ప్రచారాలు

పెన్‌పహాడ్ : బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తేస్తారనడం, రాజ్యాంగాన్ని మారుస్తారనడం కాంగ్రెస్ అసత్యపు ప్రచారమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం లింగాల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం నేర్పడం ఖాయమన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోకల రాములు, జుట్టుకొండ సత్యనారాయణ, కిషన్, శోభారాణి, సంధ్య, శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ తోకముడిచాయి



మాట్లాడుతున్న రాంరెడ్డి దామోదర్ రెడ్డి

- సూర్యాపేటలో కాంగ్రెస్‌కు 40వేల మెజార్టీ తీసుకురావాలి
- రోడ్‌షోలో మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు ఆర్డీఆర్

సూర్యాపేట : పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ స్థానం వార్ వన్ సైడేనని, ఇక్కడ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తోకముడిచాయని మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కె.రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం రాత్రి సూర్యాపేట పట్టణంలో ఆ పార్టీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డితో కలిసి భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్‌లు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. చేసే పనులను మాత్రమే కాంగ్రెస్ పార్టీ చెబుతుందని, చెప్పిందంటే ఆ హామీలను నెర్వవేర్చి తీరుతుందని స్పష్టం చేశారు. సూర్యాపేట నియోజకవర్గంలో రఘువీర్‌రెడ్డికి 40వేల మెజార్టీని తీసుకొచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

ఓట్లు చీల్చేందుకే బీ టీమ్ పనిచేస్తోంది..

సూర్యాపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి బీ టీమ్‌గా బీజేపీ పనిచేస్తోందని నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి అన్నారు. ఇక్కడ ఆ పార్టీ గెలిచేది లేదని, కేవలం ఓట్లు చీల్చి బీఆర్ఎస్ గెలిచేందుకు మాత్రమే ఉపయోగపడుతోందన్నారు. నల్లగొండ జిల్లా అభివృద్ధిపై ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు తాను సవాల్ చేస్తున్నానని, ఈ పదేళ్ల కాలంలో నల్లగొండ జిల్లానే కాదు.. పేటలో ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మెంబర్ రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దోసపాటి గోపాల్, వేదాసు వెంకయ్య, నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, జ్ఞానసుందర్, కొప్పుల వేణారెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, తండు శ్రీనివాస్, చింతమళ్ల రమేష్ పాల్గొన్నారు.



రోడ్‌షోలో పాల్గొన్న నాయకులు

అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే కుట్ర



తుంగతుర్తి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

- ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి : బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం కొత్తగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుస్తామనడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాముడి పేరుతో రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. అనంతరం వెలుగుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు, టీపీసీసీ సభ్యుడు గుడిపాటి నర్సయ్య, నాయకులు పాలకుర్తి రాజయ్య, దొంగరి గోవర్ధన్, దాయం ఝాన్సీ, ఓరుగంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీకి ఓటమి తప్పదు



అర్వపల్లిలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి



తిరుమలగిరిలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న జహంగీర్

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

అర్వపల్లి : పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీకి ఓటమి తప్పదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. భువనగిరి సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ గెలుపుకోసం శుక్రవారం అర్వపల్లి, జాజిరెడ్డిగూడెంలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టులతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ ఎన్నికల్లో జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీ అభ్యర్థి జహంగీర్, మల్లు లక్ష్మి, సీపీఎం జిల్లా కార్యదర్శి నాగార్జునరెడ్డి, నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, ఏకలక్ష్మి, కోట రమేష్, నాగరాజు, ధర్మానాయక్, మధు, సోమన్న, ఆనంద్, వెంకటేష్, వెంకటేశ్వర్లు సత్యం, శంకర్‌రెడ్డి, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : పార్లమెంటు ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ.జహంగీర్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరి, తాటిపాముల గ్రామాల్లో నిర్వహించిన ప్రచార సభల్లో పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టులను గెలిపిస్తే చట్ట సభల్లో ప్రజల వాణి వినిపిస్తారని అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఉప్పలయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, ఎస్.సైదులు, భూపతి వెంకటేశ్వర్లు, సోమన్న, జగదీష్, వెంకటేశ్వర్లు, ఆనంద్, రాంబాబు, లింగయ్య, లక్ష్మి, సోమయ్య, అబ్రహం పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

నూతనకల్ : భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి కోరారు. శుక్రవారం బిక్కుమళ్లలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బొల్క కుమార్, కప్పల హన్మంతు, గునగంటి లింగయ్య పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రచారం

చివ్వెంల : నల్లగొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంతోపాటు దురాజ్‌పల్లి, ఖాసీంపేట, గుంజలూరు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చింత వినయ్, మండల అధ్యక్షుడు సిరపంగి నవీన్, బొజ్జ కిరణ్, తాటిపాముల నవీన్, మేడి క్రిష్ణ, కొడేటి గోపి పాల్గొన్నారు.

అర్వపల్లి : భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామంలో శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

బీసీలను విస్మరించిన పార్టీలను ఓడించాలి

మద్దిరాల : బీసీలను విస్మరించిన పార్టీలను వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని గొడహక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్టే విజయ్‌కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ వర్గానికి చెందిన బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



అర్వపల్లి : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సామేల్

పెన్‌పహాడ్ : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు అనిరెడ్డి వెంకట్‌రెడ్డి, బండి రామకృష్ణారెడ్డి, పేర్ల శ్రీధర్, రణపంగ దుర్గయ్య, సతీష్‌లతో పాటు మరికొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్, తూముల భుజంగరావు, పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, జూకూరి గాంధీ, మామిడి చంద్రం, భరత్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, తీగల గిరిధర్‌రెడ్డి, కొంపెల్లి మల్లారెడ్డి, చురుకంటి చంద్రారెడ్డి, తాడూరి లింగయ్య, వల్లమళ్ల జయాకర్, బండారు లింగారెడ్డి, బద్దం ప్రశాంత్, పగిళ్ల అశోక్, గాడ్డుల వెంకటయ్య, ఎండీ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్, కొమ్మాల గ్రామవాసి కుంట్ల సురేందర్‌రెడ్డితో పాటు సుమారు 200మంది శుక్రవారం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, మండడి పూర్ణచంద్రారెడ్డి, గంగదెరి శ్రీనివాస్, సంగు జానయ్య, బీరవోలు విక్రంరెడ్డి, గుడిపల్లి మధుకర్ రెడ్డి, నిద్ర సంపత్, నాయకులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేకమంది కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరిలోని తన నివాసంలో బండరామారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు ఎంపీటీసీ రేగటి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రేగటి రామాంజి, నరేష్, ఎల్లయ్య, విద్యాసాగర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై అనేకమంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు తెలిపారు. మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఆయా పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో అడ్డి కేశవులు, సైదులు, శివనాయక్ పాల్గొన్నారు.

రెడ్డిగూడెం గ్రామానికి చెందిన నాయకులు..

మద్దిరాల : మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 25 కుటుంబాల వారు ఆ పార్టీకి రాజీనామా చేసి గ్రామ శాఖ అధ్యక్షుడు దగ్గుల మల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ పార్టీ కుండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నల్లాని సోమేశ్వర్‌రావు, బూర్గుల జ్ఞానస్వరూప్, తీగల వెంకన్న, రేటైని జన్నయ్య, వెంకటయ్య, దుగ్యాల కిషన్‌రావు, కనకచారి, కూజ ఎల్లేష్, వల్లపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో..



కాంగ్రెస్‌లో చేరుతున్న నూతనకల్ ఎంపీపీ..



మద్దిరాలలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

ఐదు నెలల్లోనే ప్రభుత్వంపై విరక్తి

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్



మాట్లాడుతున్న కిషోర్‌కుమార్

తిరుమలగిరి : కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఐదు నెలలకే ప్రభుత్వంపై ప్రజలకు విరక్తి కలిగిందని తుంగతుర్తి మాజీ శాసన సభ్యుడు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ ప్రజలకు న్యాయం జరిగిందని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గానికి 2014 ముందు 40 వేల ఎకరాలు సాగయితే బీఆర్ఎస్ హయాంలో 1.40 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కోఆర్డినేటర్ బూడిద భిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లాలో ఒక సామాజిక వర్గానికే న్యాయం చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జా దీపికా యుగేందర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, కొమ్మినేని సతీష్, దూపటి రవీందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం

సూర్యాపేట : నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపుకోసం పట్టణంలోని బాలాజీ నగర్‌లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అభినయ్, మాజీ కౌన్సిలర్ వర్దెల్లి శ్రీహరి, తన్వీర్ అహ్మద్, సీతా ప్రతాప్‌కుమార్, శ్రీరాములు పాల్గొన్నారు.

తిరుమలగిరి : భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు శుక్రవారం తిరుమలగిరిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యాదగిరి, హీరూ నాయక్, జంపాల భిక్షం, సోమ కృష్ణ పాల్గొన్నారు.

అర్వపల్లి : భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని మండల పరిధిలోని తిమ్మాపురం, కొమ్మాల గ్రామాల్లో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్‌లు జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, నాయకులు పాల్గొన్నారు.

మద్దిరాల : చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడారు.

చివ్వెంల : కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు అక్కలదేవిగూడెం, బి.చందుపట్ల, మొగ్గయ్యగూడెం, భీమ్లాతండా గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

నూతనకల్ : కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో ప్రచారంలో మాట్లాడారు.

నాగారం : చామల కిరణ్‌కుమార్‌ని గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు కడారి రజినీకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కడారి యాదవరెడ్డి, కడారి సోమయ్య, యాకస్వామి పాల్గొన్నారు.

పేదల పక్షాన నిరంతరం పోరాడే నాయకుడు జహంగీర్

మద్దిరాల : పేదల పక్షాన నిరంతరం పోరాడే నాయకుడు జహంగీర్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు కోట గోపి అన్నారు. భువనగిరి సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని శుక్రవారం మండల పరిధిలోని రెడ్డిగూడెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కల్లెపల్లి భాస్కర్, సోమయ్య, వెంకన్న, అశోకరావు, తదితరులు పాల్గొన్నారు.

సనాతన ధర్మమే శ్రీరామరక్ష

భానుపురి : విశ్వ గురువుగా విలసిల్లి ప్రపంచానికి జ్ఞాన భిక్ష పెట్టిన సనాతన ధర్మమే ప్రపంచానికి శ్రీరామరక్ష అని ఆధ్యాత్మిక శిక్షణా తరగతుల కన్వీనర్ నాగవెల్లి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని భగవద్గీత మందిరంలో దేవాలయాలు, ధార్మిక సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక, వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతుల ముగింపు సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. విద్యార్థులు శిక్షణా తరగతుల్లో నేర్చుకున్న భగవద్గీత, హనుమాన్ చాలీసా, నీతి పద్యాలు, దేశభక్తి గీతాలు, భజన కీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో శిక్షణా తరగతుల కన్వీనర్ పర్వతం శ్రీధర్ కుమార్, మొరిశెట్టి రామ్మూర్తి, అప్పం శ్రీనివాస్, నాగవెళ్లి దశరథ, రాగి భాస్కరాచారి, పోలా వీరభద్రమ్, మునగాల సుదర్శన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే ప్రజలకు సంతోషం

చివ్వెంల : బీఆర్ఎస్ పాలనలోనే ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల క్రిష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంతో పాటు మున్యానాయక్‌తండా, రాజుతండా, సూర్యాతండా, వట్టిఖమ్మంపహాడ్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, జటంగి వెంకటేశ్వర్లు యాదవ్, పబ్బు సైదులు, నర్సింహారావు పాల్గొన్నారు.

నూతనకల్ : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలను ఓడించి భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య కోరారు. శుక్రవారం సోమ్లాతండా, బక్కహేమ్లా తండా గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గుగులోతు నర్సింగ్‌నాయక్, బత్తుల సాయిలుగౌడ్, లింగారెడ్డి పాల్గొన్నారు.

అర్వపల్లి : భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కుంచమర్తిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, మన్నె సింహాద్రియాదవ్, భాస్కర్‌రెడ్డి, వీరస్వామి, లింగరాజు పాల్గొన్నారు.

తుంగతుర్తి : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. శుక్రవారం సంగెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు.